ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

మంథని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం.వి. నాయక్

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మంథని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం.వి. నాయక్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి డి ఎఫ్ ఓ ఆదేశాల మేరకు మంథని ఎఫ్ ఆర్ ఓ ఎం.వి. నాయక్ ఆధ్వర్యంలో ఖాన్సాయిపేట, భట్ పల్లి గ్రామాల్లో కార్డాన్ సెర్చ్, రైడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో వన్యప్రాణి వారోత్సవాల పై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. అడవులను నరకడం, వన్యప్రాణులను వేటాడడం చట్టరీత్యా నేరమని, అటవీ సంపదను కాపాడడం లో ప్రజలు భాగస్వాములు కావాలని ఎఫ్ఆర్ఓ నాయక్ పిలుపునిచ్చారు. అనంతరం శివ్వారం వన్యప్రాణి అభయారణ్యంలో క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఏక్లాస్ ఫూర్ అటవీ ప్రాంతంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో పెద్దపల్లి ఎఫ్ ఆర్ ఓ టి. సతీష్ కుమార్ తో పాటు మంథని, పెద్దపల్లి రేంజ్ ల డిప్యూటీ రేంజ్ అధికారులు, సెక్షన్ అధికారులు, బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

సంపుటి : 16 సంచిక : 078 శనివారం 03-10-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

వేయి స్తంభాల దేవాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు..

గాంధీ చూపిన శాంతి మార్గం.. అందరికీ ఆదర్శనీయం..

ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

చారిత్రిక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో స్వర్గీయ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ 157 వ జయంతి సందర్భంగా దేవాలయంలో కేంద్ర పురావస్తు శాఖ కార్యాలయం వద్ద కేంద్ర పురావస్తు శాఖ జిల్లా అధికారి అజిత్ ఆధ్వర్యంలో మాహాత్మ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి మహాత్మా గాంధీని స్ఫూర్తిగా తీసుకొని ఆలయ ప్రాంగణమంతా "స్వచ్ఛభారత్ " కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పురావస్తు శాఖ సిబ్బంది తో కలిపి మానవసేవే మాధవ సేవగా భావించి దేశభక్తి దైవభక్తి తో కూడిన విలువలు పెరగాలనే దృక్పథంతో దేవాల యం చుట్టు పరిసరాలన్నీ శుభ్రం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ మాట్లా డుతూ..గాంధీ మహాత్ముని సాంఘిక సంస్కరణల అజెండాకు పరిమితులు ఉన్నాయని అస్పృశ్యులను గౌరవప్రదంగా పిలిచేందుకై హరిజన్ అనే పదాన్ని ఆయన సృష్టించారు ఇప్పుడు దాని స్థానంలో దళిత్ అనే పదం వాడుకోలోకి రావడం ఒక వివేకవంతమైన కాలానుగుణ్య మార్పు. సాంప్రదాయ ఆర్థిక వ్యవస్థలో మహిళలు పాల్గొన దంపై గాంధీ అభిప్రాయాలు సందిగ్ధ స్వభావంతో ఉండేవి అయినప్పటికీ కుల దౌష్ట్యాలను జెండర్ వివక్షను వ్యతిరేకించ డంలో వాటిని రూపుమాపే దృష్టిలో తన సమకాలిన జాతీయవాదులు అందరికంటే ఆయన చాలా అభ్యుదయత్మ కంగా ముందుండేవారని గంగూ ఉపేంద్ర శర్మ పేర్కొన్నారు. అనంతరం ఆలయ పరిసర ప్రాంతంలో పరిసరాల పరిశుభ్రత మరియు మొక్కలు నాటే కార్యక్రమం పర్యావరణ పరిరక్షణలో... ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచిస్తూ పరిసరాలను పరిశుభ్రం చేస్తూ మొక్కలు నాటారు. అనంతరం కేంద్ర పురవ శాఖ జిల్లా అధికారి అజిత్ మాట్లాడుతూ గాంధీజీ ప్రత్యేక గురైన 78 ఏళ్ల తర్వాత కూడా ఆయనపై ఎందుకు ఉద్దేశం ప్రచారాలు ఎందుకంటే లౌకికవాదం, ప్రజాస్వామ్యం సమానత్వం, దయ,కరుణ, సౌభ్రాతృత్వం సుహృద్భావం తదితర విలువలకు ఆయన ప్రతీక ఉన్నారని పేర్కొన్నారు .

ఇంకా ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది మధుకర్, పురావస్తు శాఖ కోఆర్డినేటర్ నిరంజన్,ఇబ్బంది రమేష్, శ్రీనివాస్,సలీం తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో దేవతా వృక్షాలైన జమ్మి మామిడి వృక్షాలను నాటడం జరిగినది. వృక్షాలను పెంచడం వలన మానవ మనుగడకు వృక్షాల ద్వారా వాటిని పెంచడం వలన జీవితాలలో ఆరోగ్యకరమైన సంరక్షణ ఏర్పడుతుందని అజిత్ పేర్కొన్నారు.

తెలంగాణ కోసం ఉద్యమించిన జర్నలిస్టులకు స్వరాష్ట్రంలోనే తీరని అన్యాయం..

కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిం దని మండిపడ్డ..

టి యు డబ్ల్యూ జే.. హెచ్ 143 జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు.. మస్కపురి సుధాకర్, ఆర్వం రాజ్ కుమార్



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(టి యు డబ్ల్యూ జే - హెచ్ 143) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించిన ఉత్తరాల ఉద్యమానికి హన్మకొండ జిల్లాలో అనూహ్య స్పందన లభించింది. ప్రభుత్వ ఉద్యో గుల మాదిరిగా జర్నలిస్టులకు కూడా క్యాస్ లెస్ హెల్త్ కార్డులు మంజూరి చేయాలనే డిమాండ్ తో యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అల్లం నారా యణ, ఆస్కాని మారుతిసాగర్ రాష్ట్ర వ్యాప్తంగా పోస్ట్ కార్డు ఉద్యమాన్ని హైదరాబాద్ లో ప్రారభించారు. అందులో భాగంగా హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్ లోని జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులు పోస్ట్ కార్డు ఉద్యమం ప్రారంభించారు. జిల్లా కేంద్రంలో మొదలైన ఈ ఉద్యమం మండల కేంద్రాల్లో కూడా జరుగుతుందని యూనియన్ హన్మకొండ జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మస్కపురి సుధాకర్, అర్వం రాజ్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన జర్నలిస్టులకు స్వరాష్ట్రంలో అన్యాయం జరుగుతుందని,కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్యాన్ని గాలికి వదిలే సిందని విమర్శించారు. హెల్త్ కార్డుల విషయంలోనే కాకుండా ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్ ల మంజూరిలో కూడా జర్నలిస్టు లకు ప్రభుత్వం తీరని ద్రోహం చేస్తుందని అన్నారు. జర్నలి స్టుల క్యాస్ లెస్ హెల్త్ కార్డుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 150 పోస్ట్ కార్డులు రాశారు. ఈ కార్యక్ర మంలో యూనియన్ రాష్ట్ర నాయకులు చిలుముల సుధాకర్, బీఆర్ లెనిన్,తడక రాజ్ నారాయణ, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, యూనియన్ నేతలు కక్కెర్ల అనిల్ కుమార్, పోగాకుల అశోక్,తాళ్లపెల్లి వేణుగో పాల్,పోగాకుల ప్రభాకర్, అల్లం రాజేష్ వర్మ, మైదం సుధాకర్, దుంపల పవన్,గోకారం శ్యాం కుమార్, బుడిగే శ్రీనివాస్,తోట తిరుమల్, మంద సాల్మాన్, సంపేట సుధాకర్,గొట్టె వెంకన్న, బండారి సతీష్,చేతి శ్రీనివాస్, చింతల సత్యనారాయణ బొమ్మగాని ఆదర్శ్ గౌడ్, దేవేందర్, కర్నాకర్, సునీల్, రవి తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి మరియు మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను హనుమ కొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. హనుమ కొండ డీసీసీ అధ్యక్షులు ఇన గాల వెంకట్రామ్ రెడ్డి నాయక త్వంలో తొలుత డీసీసీ కార్యా లయంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించా రు. అనంతరం డీసీసీ భవన్ నుండి పబ్లిక్ గార్డెన్ వరకు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా తరలివెళ్లారు. పబ్లిక్ గార్డెన్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథులుగా హాజర య్యారు. నాయకులు అందరూ కలిసి 36వ సర్వోదయ చరక అభ్యాస శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, అక్కడ రూపొందిం చిన గాంధీ మహాత్ముని చిత్రపటం పెయింటింగ్‌ను ఆవిష్కరించారు.

ఆ తర్వాత పబ్లిక్ గార్డెన్స్‌లో జిల్లా కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయ్, సత్య శారదలతో కలిసి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ..సత్యం, అహింస అనే ఆయుధాలతో బ్రిటీష్ పాలనపై పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియా డారు. గాంధీజీ చూపిన శాంతి మార్గం నేటి సమాజానికి ఎంతో ఆదర్శనీయమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపు నిచ్చారు. అదేవిధంగా జై జవాన్ - జై కిసాన్ నినాదంతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపిన లాల్ బహదూర్ శాస్త్రి సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకు న్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పు డూ గాంధేయ వాద సిద్ధాం తాలకు కట్టుబడి ప్రజా సంక్షే మం కోసం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ నివాళి కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, కూచన రవళి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి ప్రియాంక, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగాల శ్రేణులు, మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రై సిటీస్ హాఫ్ మారథాన్ పోస్టర్ ఆవిష్కరణ..

ట్రై సిటీస్ లో క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ మారథాన్‌ను నిర్వహిస్తున్నాం : కాంగ్రెస్ యూత్ రాష్ట్ర నేత.. విష్ణువర్ధన్ రెడ్డి



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

క్రెడాయ్ వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "ట్రై సిటీస్ హాఫ్ మారథాన్--2026, ఎడిషన్--2" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ యువ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆవిష్కరించారు.

అనం తరం విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడు తూ అక్టోబర్ 17 న హనుమ కొండలోని కాళోజీ కళాక్షేత్రం గ్రౌండ్స్ నుంచి మారథాన్ ప్రారంభం కానుందని,ఇందులో 21 కిలోమీటర్ల హాఫ్ మారథాన్, ఉదయం 5.30కి, 10 కిలోమీ టర్ల ఉదయం 6.15కి, 5 కిలోమీటర్ల రన్ 7.30 కి ఫన్ రన్ పేరిట నిర్వహించనున్నట్లు తెలిపారు.యువతలో ఆరోగ్యం ఫిట్‌నెస్ పై అవగాహన పెంపొందించడంతో పాటు వరంగల్ ట్రై సిటీస్ లో క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ మారథాన్ ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇరుస వడ్ల బాలాజీ, సందీప్ రెడ్డి, బోడ జీవన్,రోషన్,బండి శ్రీరామ్‌లు పాల్గొన్నారు.

అఖిలభారత విశ్వకర్మ మహాసభకు కొత్త నాయకుల ఎంపిక



ప్రత్యక్ష సాక్షి జగిత్యాల టౌన్

ది అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొలే జగన్నాథ చారి అనుమతి మేరకు జిల్లా సహాయ కార్యదర్శిగా నందగిరి కి చెందిన కలికోట వేణుగోపాల చారిని నియ మించడం జరిగిందనీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొందుకూరి శ్రీనివాస్ చారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాల్ మండల్ కార్య దర్శిగా బూరుగుపల్లి అంజయ్యను నియమించ డం జరిగిందన్నారు. జగి త్యాల మండలంకు చెందిన ఇల్లెందుల పురుషోత్తం చారి, మండలోజు ఉదయభాస్కర్ చారి సలహాదారులుగా సభ్యులుగా ఉన్నారు. వారు మాట్లాడుతూ సంఘ బలోపేతానికి కృషి చేస్తా మని, సంఘ నియమ నిబంధనలు పాటిస్తామని తెలిపారు. సహకరించిన కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇనుగుర్తి మునీందర్ చారి , సిరిసిల్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిరి దారి అశోక్ , జగిత్యాల్ మండల్ సహాయ కార్యదర్శి చారి సాయి కిరణ్, గుగ్గిళ్ళ రమణ గార్లకు మరియు సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు .

మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన గుండు సుధారాణి

ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

మాహాత్మ గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం రోజున 29వ డివిజన్ రామన్నపేటలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు బొమ్మ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కాకతీయ పట్టనాభివృద్ధి సంస్థ (కుడా) చైర్ పర్సన్, మాజీ రాజ్యసభ సభ్యురాలు, జి.డబ్ల్యూ.ఎం.సీ. మాజీ మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిథిగా, ప్రత్యేక అతిథిగా కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇన్చార్జి, మాజీ డిప్యూటీ మేయర్ తక్కల్లపల్లి అశోక్ రావు గార్లు విచ్చేసి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా గుండు సుధారాణి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పోరాడి దేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో కీలక భూమిక పోషించాడని కొనియాడారు. గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రకాళి దేవాలయం ధర్మకర్త ఓరుగంటి పూర్ణ, పార్టీ నాయకులు శ్రీరాముల సురేష్, సయ్యద్ రఫీక్, సిరిమల్ల చెన్నమల్లు, గొర్రె మహేష్, కె. నటేష్, చందర్, లోకేష్, పాక లక్ష్మణ్, సౌరం బాలకృష్ణ, రోషన్ గైక్వాడ్, ఎన్ చీ. శ్రీనివాస్, గద్వాల కృష్ణవేణి, సుతారి కళ్యాణి, కొలిపాక పద్మ, అరుణ, ఆర్పీలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివి : చైర్ పర్సన్ సంధ్యారాణి

డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్

క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని చైర్ పర్సన్ సంధ్యారాణి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చైర్ పర్సన్ సంధ్యారాణి మాట్లాడుతూ మహాత్మా గాంధీ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి భారతీయులకు స్వాతంత్ర్యాన్ని అందించారని గాంధీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని గాంధీ భారతదేశానికి చేసిన సేవలు మరువలేనివి అని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు..

బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కడారి తిరుపతి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ గారి జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ గారు స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న సందర్భంలో అహింస,సత్యాగ్రహ ఉద్యమం,సహాయ నిరాకరణ ఉద్యమం,ఉప్పు సత్యాగ్రహ ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమాలు ఇలా ఎన్నో దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకుని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ పాత్ర చిరస్మరణీయం..



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

గాంధీజీ విగ్రహానికి నివాళులర్పించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు.. స్వాతంత్ర్య సమరంలో మహాత్మా గాంధీజీ పోషించిన పాత్ర చిరస్మరణీయమని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, టీజీఈఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచే, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, గౌతమేశ్వర దేవస్థానం చైర్మన్ గుండా రాజు, మాజీ ఎం పి పి కొండ శంకర్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెండ్రి రమ, మాజీ ఏఎంసి చైర్మన్ ఆకుల కిరణ్, నాయకులు ఆరేళ్లి కిరణ్, అజీమ్ ఖాన్, రావికంటి సతీష్ కుమార్,శ్రీపతి బానయ్య, గోటికార్ కిషన్, మంథని సత్యనారాయణ, సాదుల శ్రీకాంత్, ఎరుకల ప్రవీణ్, పర్శవేని మోహన్, కుర్ర లింగయ్య, ఉడుత ప్రశాంత్, దొరగోర్ల శ్రీనివాస్, ఉడుత పర్వతాల్ యాదవ్, నామని సుగుణ, మాదాసి పద్మ, మున్సిపల్ కౌన్సిలర్ ఎల్లంకి వంశీ, తదితర నాయకులు మంథనిలోని గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ.. సత్యం, అహింసను ఆయుధాలుగా చేసుకుని గాంధీజీ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారని అన్నారు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహం వంటి ఉద్యమాల ద్వారా ప్రజలను ఏకం చేసి స్వాతంత్ర్య ఉద్యమాన్ని బలోపేతం చేశారని తెలిపారు. గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గాంధీజీ చూపిన శాంతియుత మార్గంలో ప్రజాసేవ కొనసాగిస్తున్నారని అన్నారు. గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టే నాయకత్వంలో పనిచేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. గాంధీజీ చూపిన మార్గంలో, శ్రీధర్ బాబు నాయకత్వంలో ప్రజాసేవకు అంకితమై ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలపై ప్రణాళికలు సిద్ధం

సర్పంచ్ దండేవేన సంధ్య బానేష్

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథని మండలం గుంజపడుగు గ్రామంలో మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దండవేన సంధ్య బానేష్ ఆధ్వర్యంలో వివిజి రాంజీ విజిపిపి గురించి గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని మౌలికల వసతులు కల్పనలో భాగంగా గుంజపడుగు గ్రామానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించామన్నారు. వివిజి రాంజీ ద్వారా 375 పనులు చేసుకోవచ్చని గ్రామానికి అవసరం ఉన్న రోడ్లు కుంటలు రైతులకు సంబంధించిన తోటలు, చెరువుల మరమ్మతులు, ఇంకుడు గుంతలు, డ్రైనేజ్ ఎండ్ సోక్ పిట్లు, రైతులకు పొలం కుంటలు, రైతులకు పొలాలకు వెళ్లడానికి దారులు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ సంవత్సరం గుంజపడుగు గ్రామంలో పకృతి వైపరీత్యాలకు తట్టుకునే విధంగా గ్రామంలో ముందస్తు ప్రణాళికలు చేస్తున్నామన్నారు.

ఈ సంవత్సరం ఎల్ ని నో ప్రభావంతో వర్షాలు తక్కువగా పడటం వలన భూగర్భ జలాలు కాపాడుకునేలా ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు కట్టుకోవాలని నీరు వృధా కాకుండా గ్రామానికి సంబంధించిన వివిజి రాంజీ ద్వారా పాఠశాల కాంపౌండ్ వాల్స్,



పంచాయతీ భవనాలు కట్టుకోవచ్చన్నారు . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంథని ఎస్ఐ సందీప్ కుమార్ పాల్గొని సైబర్ నేరాల పట్ల ప్రజలు ఎలా జాగ్రత్తగా ఉండాలో వివరించారు. అలాగే గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎన్నికల లక్ష్మి వార్డు సభ్యులు దొడ్డిపట్ల శంకర్, సాదుల సుజాత, సాదుల కళ్యాణి, దేవరకొండ పోచం, భోగె సంపత్, శనిగారపు సుమలత, దేవల్ల లక్ష్మి, బండి ఓదెలు ఏఎన్ఎం పద్మ, వైష్ణవి, వర్కర్లు రమాదేవి, స్వప్న, సిఏలు రాధ, భూలక్ష్మి, వ్యవసాయ శాఖ ఏఈఓ, కార్యదర్శి సతీష్ కుమార్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మెట్‌పల్లిలో హార్ట్ ఫుల్ నెస్ వారి మూడు రోజుల ఉచిత ధ్యాన శిక్షణ..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్ పల్లి పట్టణంలోశుక్రవారం హార్ట్ఫుల్నెస్స్ వారి ధ్యానోత్సవం కార్యక్రమం పోస్టర్ని ఆవిష్కరిస్తున్న మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రిహోహొనిర్వాహకులు హార్ట్ ఫుల్ నెస్ వారి మూడు రోజుల ఉచిత ధ్యాన శిక్షణ ఉంటుందని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు పడిగెల శ్రీనివాస్ న్యాయవాది దొంతుల పవన్ అల్లకట్టు సత్యనారాయణ మహాజన్ నవీన్ కోట జీవన్ శ్యామ్ శివానందం కంఠాల ఆనందం వేణు పడిగేల శివ తదితరులు పాల్గొన్నారు.



మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని హనుమకొండ బాలసముద్రం లోని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ హనుమకొండ జిల్లా కార్యాల యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ శాసనసభ్య లు దాస్యం వినయ్ భాస్కర్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గాంధీజీ దేశానికి అందించిన సేవలను, స్వాతంత్ర్య సమరంలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నా రు.సత్యం, అహింస, శాంతి, సహనం వంటి గాంధీజీ ఆశయాలు నేటి సమాజానికి కూడా ఎంతో ప్రేరణనిస్తాయని దాస్యం వినయ్ భాస్కర్ గారు పేర్కొన్నారు. మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక సమానత్వం వంటి సూత్రాలను ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటం, ఆయన త్యాగాలు, ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన నాయకత్వం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు.గాంధీజీ ఆశయా లను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘనంగా నివాళుల ర్పించారు.

మంత్రి శ్రీధర్ బాబుకు అభినందనలు తెలిపిన ఇనుముల



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథని నియోజకవర్గ రాజకీయాల్లో ప్రవేశించి 29 ఏండ్లకే మొదటి సారి ఎమ్మెల్యేగా ఎన్నికయినప్పటి నుండి నేటికీ 27 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో రాష్ట్ర మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు. 1999లో రాష్ట్ర రాజకీయాల్లో అజాత శత్రువు, మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు మరణాశేతరం రాజకీయ రంగ ప్రవేశం చేసిన జననేత శ్రీధర్ బాబు అని ఆయన గుర్తు చేశారు. 29 ఏండ్లకే 1999 సెప్టెంబర్ 18వ తేదీన జరిగిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో అక్టోబర్ 6వ తేదీన వెలువడిన ఎన్నికల ఫలితాల్లో సమీప టిడిపి అభ్యర్థి స్వర్గీయ చందుపట్ల రాంరెడ్డి పై 15 వేలకు పైగా ఓట్ల మెజారిటీ తో మొదటి సారి విజయం సాధించారు. అప్పటి నుండి తన 56 ఏండ్లలో 5 మార్లు మంథని ఎమ్మెల్యేగా రెండు మార్లు రాష్ట్ర మంత్రిగా పదవీ భాద్యతలు చేపట్టారు. ఈ మేరకు తన రాజకీయ జీవితంలోకి అడుగిడీ,మొదటిసారి పొందిన చారిత్రక విజయానికి అక్టోబర్ 6వ తేదీకి విజయవంతంగా 27 ఏండ్లు పూర్తి అవుతున్న సందర్భంగా ఈరోజు వారికి అభినందనలు తెలిపి, శాలువా తో సత్కరించి రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి మరింత ఉన్నత పదవులు చేపట్టాలని కోరుకోవడం జరిగింది. సతీష్ భార్య ఇనుముల విజేత ఆయన వెంట ఉన్నారు.

కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా గాంధీజీ గారిని స్మరించుకొని గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పించి, విద్యార్థినులకు పండ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపెల్లి గంగన్న మాట్లాడుతూ గాంధీజీ సత్యం, అహింస, సేవాభావం, క్రమశిక్షణ వంటి విలువలు నేటి సమాజానికి కూడా ఆదర్శమని, విద్యార్థినులు ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చిర్ర దిలీప్,మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ జెల్ల అనిల్ కుమార్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురం శెట్టి గౌతమ్ నాయకులు మ్యాక



స్వామి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కట్ట లక్ష్మణ్, చాడ సత్తన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పస్తం నారాయణ, సతీష్ గౌడ్, రామ్మోహన్ రెడ్డి రాజా రావు స్వామి వేములవాడ మల్లేష్ ఎర్ర హరీష్ ఇతరులు పాల్గొన్నారు

భీమ్‌రాజ్‌పల్లి పంచాయతీ చారిత్రక నిర్ణయం: ప్లాస్టిక్‌కు వీడ్కోలు, బాల్య వివాహాలకు చెక్



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక రుగ్మతల నిర్మూలనకు జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం భీమ్‌రాజ్‌పల్లి గ్రామ పంచాయతీ శ్రీకారం చుట్టింది. గాంధీ జయంతిని పురస్కరించుకుని గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత, బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు సర్పంచ్ కొలగాని శ్రీలత గంగాచారి అధ్యక్షతన పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానాలు ఆమోదించి, గ్రామ పెద్దలతో కలిసి సామూహిక ప్రతిజ్ఞ చేసింది.

ఈ సందర్భంగా పాలకవర్గం తీసుకున్న కీలక నిర్ణయాలు.. – రూ. 5,000 కఠిన జరిమానా: గ్రామంలో నిర్వహించే శుభకార్యాలు, వేడుకల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్, విస్తరాకులు, గ్లాసులు వాడితే నిర్దాక్షిణ్యంగా రూ. 5,000 జరిమానా విధిస్తారు. వీటికి బదులుగా అరిటాకులు, మోదుగ ఆకులు, స్టీల్ పాత్రలనే వాడాలని స్పష్టం చేశారు. ఈ నిబంధన తక్షణమే అమల్లోకి వచ్చింది. బాల్య వివాహాల రహిత గ్రామ నిర్మాణం: గ్రామంలో ఎక్కడా బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

బాధ్యతాయుత భాగస్వామ్యం.. ప్లాస్టిక్ రహిత, చైతన్యవంతమైన ఆదర్శ గ్రామ నిర్మాణంలో ప్రజలు, యువత స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని సర్పంచ్ శ్రీలత, ఉపసర్పంచ్ బొమ్మెన రాజమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత జేసీ కందుకూరి కృష్ణారెడ్డి, లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు బొమ్మన కుమార్, పంచాయతీ కార్యదర్శి శైలజ, వార్డు సభ్యులు రేవెల్లె కుమార్, సాగర్, గంగవ్వ, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ గాంధీ చౌక్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి..



యాదవ రావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా బాన్సువాడ పట్టణ కేంద్రంలోని గాంధీ చౌక్‌లో మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి, సహనం అనే విలువలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు మహాత్మ గాంధీ అని అన్నారు. స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ చూపిన అహింసా మార్గం, ప్రజలను ఏకం చేసిన నాయకత్వం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, సమానత్వం కలిగిన, సామాజిక న్యాయంతో కూడిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గాంధీజీ ఆలోచనలు, ఆదర్శాలు నేటి సమాజానికి మాత్రమే కాకుండా భావితరాలకు కూడా మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కాసుల విజయ , బాన్సువాడ పట్టణ కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొని మహాత్మ గాంధీకి నివాళులర్పించారు.

32వ డివిజన్లో గాంధీ జయంతి

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు 32 వ డివిజన్లోని కోయవాడ మహాత్మా గాంధీ విగ్రహానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరిగే శీను ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 32వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పల్లం పద్మ రవి పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశ స్వతంత్రం కోసం చేసిన పోరాటాన్ని సత్యం అహింసా మార్గంలో ఆయన చూపిన స్ఫూర్తి స్మరించుకున్నారు గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువకులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు..

ఆయన కలలుగన్న స్వేచ్ఛమైన సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సందీప్ బత్తిని రంజిత్ కుమార్ కస్తూరి వంశీ అనిల్ సాంబయ్య దుర్గయ్య చల్ల నరసింహ అల్లం పెద్ద సాంబ గంధం రెడ్డి గంధం చిన్న దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎక్సెలెన్స్ అవార్డ్ ఆఫ్ ది ఇయర్ 2026 అవార్డు అందుకున్న శరత్ బాబు

శరత్ బాబుకు పలువురు అభినందనలు

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా" ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా (పి ఎ ఐ) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక మరియు సంస్కృతిక కమిషన్" ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మరియు ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం సహకారంతో "నా భారతదేశశీ 80 ఏళ్ల ప్రజాస్వామ్యం మరియు స్వాతంత్ర్యం "

అనే ఇతివృత్తంతో జాతీయ ఫోటోగ్రఫీ 2026 ను సంయుక్తంగా నిర్వహించింది.16 రాష్ట్రాల నుండి పాల్గొన్న 182 మంది ఫోటో కళాకారులు 352 ఫొటోలు సమర్పించారు. దేశంలోని వివిధ ప్రాంతాల ఫోటోగ్రాఫర్ల సృజనాత్మక దృష్టి ద్వారా ప్రజాస్వామ్య స్ఫూర్తి, ఐక్యత , సంస్కృతి, వారసత్వం, వైవిధ్యం, దేశభక్తి మరియు ఆకాంక్షలను చాటి చెప్పే విధంగా , భారత దేశానికి ఒక అర్థవంతమైన ఫోటోగ్రాఫిక్ నివాళిగా ఈ విశిష్టమైన జాతీయ ఫోటోగ్రఫీ కార్యక్రమం రూపొందించబడింది. సాంప్రదాయ ఫోటోగ్రఫీ పోటీలకు అతీతంగా , సమకాలీన భారతదేశ స్ఫూర్తిని దృశ్య రూపాలను నమోదు చేయడానికి ఫోటోగ్రాఫర్లను ప్రోత్సహించే ఒక ప్రత్యేక ఉద్దేశంతో ఈ పోటీని నిర్వహించారు.



ఇందులో భాగంగా మన తెలంగాణ రాష్ట్రశీ, వరంగల్ జిల్లా శంభునిపేట ప్రాంతం నుండి వనం శరత్ బాబు సెలెక్ట్ అవార్డును అందుకున్నారు శరత్ బాబుకు అవార్డు రావడం పట్ల స్థానిక రంగసాయిపేటలోని కాకతీయ సేవా సమితి సభ్యులు మిత్ర పరపతి సంఘం, జనతా పరపతి సంఘం, వీరభద్ర పరపతి సంఘం, వినాయక పరపతి సంఘం, జై హనుమాన్ పరపతి సంఘం, సుభాష్ చంద్రబోస్ పరపతి సంఘం, వీరాంజనేయ పరపతి సంగం అధ్యక్ష కార్యదర్శులు శరత్ బాబుకు అభినందనలు తెలిపారు

తల్లిపాలే శ్రీరామరక్ష



చాలామంది బాలింతలు శిశువుకు తల్లిపాలను కాకుండా సీసాపాలు పడుతుంటారు. కనీసం బిడ్డకు పట్టే పాలప్యాకెట్‌పై గడువు తేదీనైనా చూడకుండా గుడ్డిగా కొనేస్తున్నారు. ఇటీవలి కాలంలో అంతర్జాతీయంగా ప్రముఖ ఫుడ్ సంస్థ అయిన 'నెస్లే' తమ బేబీ ఫార్ములా ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించడం కలకలం రేపింది. ఈ ఉత్పత్తుల్లో ప్రమాదకరమైన బ్యాక్టీరియల్ టాక్సిన్ ఉందన్న అనుమానంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ వార్తలపై నెస్లే ఇండియా స్పందిస్తూ.. భారత్‌లో విక్రయించే తమ ఉత్పత్తులన్నీ స్థానికంగా తయారైనవేనని, విదేశాల్లో రీకాల్ చేసిన బ్యాచ్‌లతో ఇక్కడి ఉత్పత్తులకు సంబంధం లేదని స్పష్టం చేసింది. ఇక్కడి ఉత్పత్తులు ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని భరోసా ఇచ్చింది. ఏది ఏమైనా సీసా పాలు బిడ్డ ప్రాణానికి హానికరమని వైద్య నిపుణులు హెచ్చరిస్తుండటం గమనార్హం. శిశువు ఆరోగ్యాన్ని ఇబ్బందుల్లోకి నెట్టే ప్యాకెట్ పాలపై పలువురు వైద్యులు స్పందిస్తూ.. 'ప్యాకెట్ పాలలో చేరిన 'సెరూలైడ్' అనే టాక్సిన్ ఎంత వేడి చేసి మరిగించినా నాశనం కాదు. ఇది నేరుగా శిశువుల కణాల్లోని శక్తి కేంద్రాలైన మైటోకాండ్రియాను దెబ్బతీస్తుంది. దీంతో పాలు తాగిన 30 నిమిషాలకు వాంతులు, విరేచనాలు, తీవ్రమైన కడుపు నొప్పి వంటి లక్షణాలతో చిన్నారులు ఇబ్బందిపడతారు. ఎరువులు, పారిశ్రామిక వ్యర్థాల వల్ల నేల, నీరు కలుషితమై.. పశువుల ద్వారా పాలల్లోకి ఆర్సెనిక్, కాడ్మియం, సీసం వంటి భారలోహాలు చేరుతున్నాయి. ప్యాకేజింగ్ సమయంలో కలిసే 'ఫరెవర్ కెమికల్స్' కూడా శిశువుల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. ఫార్ములా పాలు వాడేవారు గడువు తేదీతోపాటు ప్యాకేజింగ్ నాణ్యతనూ తనిఖీ చేయాలి. కలిపిన పాలను ఎక్కువసేపు నిల్వ ఉంచకుండా వెంటనే వాడాలి. బిడ్డలో ఏవైనా అనారోగ్య లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి' అని సూచిస్తున్నారు. శిశువు మెదడు 85-90 మొదటి రెండేళ్లలోనే అభివృద్ధి చెందుతుంది. ఈ కీలక సమయంలో కలుషితమైన కృత్రిమ పాలను ఇవ్వడం కంటే, అత్యంత సురక్షితమైన తల్లిపాలను ఇవ్వడం ఎంతో అవసరం. ప్రకృతి సిద్ధమైన తల్లిపాలు బిడ్డను రసాయనాలు, బ్యాక్టీరియా నుంచి రక్షిస్తాయి. శిశువు ఎదుగుదలకు ఎంతగానో తోడ్పాటునందిస్తాయి.

నోటి అల్సర్లకు ఇంట్లోనే చెక్!



ప్రస్తుతం చాలామంది మహిళల్లో నోటి అల్సర్లు కనిపిస్తున్నాయి. ఒత్తిడి, నిద్రలేమి, విటమిన్ లోపంతోపాటు నెలసరి సందర్భంగా హార్మోన్లలో మార్పుల వల్ల ఈ సమస్య ఎక్కువగా వస్తున్నది. కారణాలు ఏవైనా.. నోటి అల్సర్లతో తీవ్రమైన నొప్పితోపాటు నీరు తాగడానికీ ఇబ్బంది పడాల్సి వస్తుంది. అయితే, ఈ సమస్యకు అల్లోపతి మందులకు బదులుగా.. వంటింటి చిట్కాలతోనే పరిష్కారం చూపొచ్చని నిపుణులు చెబుతున్నారు.

నోటి అల్సర్లను తగ్గించడంలో తేనె సమర్థంగా పనిచేస్తుంది. ఇందులో యాంటి మైక్రోబియల్ గుణాలు అధికం.

అల్సర్లను కలిగించే బ్యాక్టీరియాను ఇట్టే నిర్మూలిస్తుంది. కాబట్టి, సమస్య ఎక్కువగా ఉన్నచోట కొద్దిగా తేనె రాస్తే .. మంచి ఫలితం కనిపిస్తుంది. తేనెకు చిటికెడు పసుపు కలిపితే.. త్వరిత ఉపశమనం కలుగుతుంది. అల్సర్లను తగ్గించే శక్తి లవంగాలకు ఉన్నదని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. లవంగాలను నమిలినా, సమస్య ఉన్న చోట లవంగాల నూనెను అప్లయి చేసినా.. అల్సర్లు తగ్గుతాయని అంటున్నారు. తులసి ఆకుల్లో యాంటి ఇన్‌ఫ్లమేటరీ, యాంటి బ్యాక్టీరియల్, యాంటి ఆక్సిడెంట్‌తోపాటు ఇమ్యునో మాడ్యులేటరీ లక్షణాలు పుష్కలంగా లభిస్తాయి. అలర్జీలతోపాటు వివిధ నోటి రుగ్మతలను తగ్గించడంలోనూ తులసి ఆకులు ముందుంటాయి. రోజుకు నాలుగైదుసార్లు కొన్ని తులసి ఆకులను నమలడం వల్ల.. నోటి అల్సర్లకు చెక్ పెట్టొచ్చు.

నోటి పుండ్లు ఉన్న ప్రాంతంలో కొద్దిగా కొబ్బరినూనె రాస్తే.. మంచి ఉపశమనం కలుగుతుంది. ఎండుకొబ్బరి ముక్కలను నమిలినా అల్సర్లు తగ్గుముఖం పడుతాయి. నోటి అల్సర్లు ఎక్కువగా బాధిస్తే.. పచ్చి కొబ్బరినీళ్లను తరచుగా తీసుకోవాలి. దీనివల్ల శరీరంలోని వేడి తగ్గి.. అల్సర్లు కూడా దూరమవుతాయి.

రాగులతో లడ్డూలను ఇలా తయారు చేసి తినండి..



ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెరగడంతో ఇప్పుడు చాలా మంది చిరు ధాన్యాలను తినడం ప్రారంభించారు. కానీ ఒకప్పుడు మన పూర్వీకులు వీటినే ప్రధాన ఆహారంగా తినేవారు. అందుకనే వారు అన్ని ఏళ్ల పాటు ఆరోగ్యంగా బతికేవారు. వృద్ధాప్యంలోనూ ఎలాంటి వ్యాధులు వచ్చేవి కావు. శారీరకంగా చాలా దృఢంగా, యాక్టివ్‌గా ఉండేవారు. అయితే చిరు ధాన్యాల్లో రాగులు ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఇవి అందరికీ అందుబాటులో ఉంటాయి. రాగులతో అనేక రకాల వంటకాలను తయారు చేయవచ్చు. మన దేశంలో ఎంతో పూర్వ కాలం నుంచే రాగులను తింటున్నారు. రాగులతో పిండి తయారు చేసి దాంతో పలు వంటకాలను వండుతుంటారు. ఈ క్రమంలోనే రాగులకు చెందిన వంటకాల్లో రాగి లడ్డూలు ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. వీటిని రోజుకు ఒకటి తింటే చాలు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

రోజూ ఒకటి తింటే ఎన్నో లాభాలు..!

ఎముకల దృఢత్వానికి..: రాగుల్లో క్యాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. వయస్సు మీద పడిన తరువాత ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల సంబంధిత సమస్యలు రాకుండా చూస్తుంది. ముఖ్యంగా చిన్నారులకు రాగులు ఎంతో మేలు చేస్తాయి. వారిలో ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. పోషకాహార లోపాన్ని తగ్గించవచ్చు. రాగుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. దీని వల్ల మలబద్ధకం సైతం తగ్గుతుంది. కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువు తగ్గాలనుకుంటున్న వారు రాగులను రోజూ ఏదో ఒక రూపంలో తింటే మేలు జరుగుతుంది. రాగులను లడ్డూల రూపంలో రోజూ తినడం చాలా సులభమైన పద్ధతిగా చెప్పవచ్చు.

రక్తహీనతకు..: రాగులు డయాబెటిస్ ఉన్నవారికి కూడా ఎంతో మేలు చేస్తాయి. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే రక్తంలో షుగర్ లెవల్స్ వెంటనే పెరగవు. పైగా వీటిల్లో ఉండే ఫైబర్ వల్ల షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. అందువల్ల డయాబెటిస్ ఉన్నవారు సైతం రాగులను తినవచ్చు. అయితే డయాబెటిస్ ఉన్నవారు రాగి లడ్డూలను తినాలనుకుంటే వాటిని బెల్లంతో తయారు చేసి తింటే మంచిది. లేదంటే ప్రయోజనాలు లభించవు. ఇక రాగుల్లో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయం చేస్తుంది. అందువల్ల రాగి లడ్డూలను తింటుంటే రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. రాగులను ఆహారంలో భాగం చేసుకుంటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

ఇలా తయారు చేయండి..: రాగి పిండితో ఇతర వంటకాలను చేయడం రోజూ కష్టంతో కూడుకున్న పని. కానీ లడ్డూలను ఒకసారి చేసి పెట్టుకుంటే రోజూ ఒకటి చొప్పున తినవచ్చు. దీంతో రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం పొందవచ్చు.

రాగి లడ్డూలను తయారు చేసేందుకు గాను రాగి పిండిని తీసుకుని ముందుగా దాన్ని పెనంపై వేయించాలి. తరువాత అందులో యాలకుల పొడి కలిపి పెట్టుకోవాలి. అనంతరం బెల్లం పాకం పట్టి ముందు సిద్ధం చేసుకు న్న రాగి పిండిలో వేసి కలపాలి. అందులోనే కాస్త నెయ్యిని మరిగించి కలపాలి. ఈ పిండిని లడ్డూల్లా తయారు చేసి నిల్వ చేయాలి. ఈ లడ్డూలను రోజుకు ఒకటి చొప్పున తినవచ్చు. అయితే బాదంపప్పు, ఖర్జూరాలు, గుమ్మడికాయ విత్తనాలు వంటి డ్రై ఫ్రూట్స్‌ను కూడా ఈ లడ్డూల్లో కలపవచ్చు. దీంతో మరిన్ని పోషకాలు లభిస్తాయి. ఇంకా ఎక్కువ లాభాలు కలుగుతాయి. ఇలా రాగి లడ్డూలను తయారు చేసి తింటే ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు.

ఊబకాయానికి సూది పొడుద్దాం



ఊబకాయం, షుగర్ వ్యాధులు.. ఇవి ప్రపంచాన్ని పీడిస్తున్న స్లోపాయిజన్ లాంటి జబ్బులు. ఇవి మనిషి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా ఊబకాయం అనేది పలు రకాల అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నది. అతి బరువుతో రోగి సులభంగా కదలలేడు. తన పని తాను చేసుకోలేక అవస్థపడుతుంటాడు. చిన్నపనికి కూడా ఆయాసపడటం, నీరసించిపోవడం.. ఇలా, బతుకంతా భారంగా సాగుతుంటుంది. ఊబకాయం అక్కడితో వదిలిపెట్టదు. గుండెను ప్రమాదంలోకి నెడుతుంది, రక్తపోటును పెంచుతుంది. మరెన్నో వ్యాధులకు కారణమవుతుంది. రోగి బరువు తగ్గించగలిగితే అటు ఊబకాయాన్ని, ఇటు డయాబెటిస్ వ్యాధినీ నియంత్రించవచ్చు. అందుకోసం జీవన శైలి, ఆహారపు అలవాట్లను మార్చుకోవడంతోపాటు వైద్యుల పర్యవేక్షణలో కొన్ని రకాల సూదిమందులు తీసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి. అసలు ఊబకాయం రావడానికి గల ప్రధాన కారణాలేంటి? దానిని నివారించేందుకు అందుబాటులో ఉన్న చికిత్సా పద్ధతులు, ఇంజెక్షన్లు ఏంటి? వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, దుష్ప్రభావాలు తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.

ఊబకాయ సమస్యకు మారుతున్న జీవన విధానమే ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ముఖ్యంగా యాంత్రిక జీవనానికి అలవాటు పడిన ప్రజల్లో శారీరక శ్రమ తగ్గింది. గంటల తరబడి ఒకే చోట కూర్చోవడం, బటన్‌లు నొక్కుతూ, (స్క్రీన్‌లను టచ్ చేస్తూ పనులు చేయడం, నడక పూర్తిగా తగ్గడం ఇలా మనుషులకు శారీరక శ్రమ లేకుండా పోయింది. దీనికి ఆహారపు అలవాట్లు సైతం తోడయ్యాయి. ఫాస్ట్‌ఫుడ్‌లు, బర్గర్లు, వేపుళ్లు, బేకరీ ఫుడ్, మాంసాహారం ఇవన్నీ ఊబకాయానికి దారితీస్తున్నాయి. సాంప్రదాయక వంటకాలు తగ్గిపోయాయి. జంక్‌ఫుడ్ తీసుకోవడం విపరీతంగా పెరిగిపోయింది. ఫలితంగా పట్టణాల్లో ఊబకాయ సమస్య నానాటికీ పెరిగిపోతున్నది. అంతేకాకుండా, ఆహార నియమాలు పాటించకపోవడం అంటే సమయానికి ఆహారం తీసుకోకపోవడం కూడా ఊబకాయానికి మరో కారణమని చెప్పవచ్చు.

ఊబకాయంతో వచ్చే ముప్పులు: మధుమేహం, గుండెపోటు, అధిక రక్తపోటు, మోకాళ్ల నొప్పులు, ఉబ్బసం (ఆయాసం), తీసుకోవాల్సిన జాగ్రత్తలు.

ఊబకాయం నుంచి విముక్తి పొందాలంటే ముఖ్యంగా జీవన విధానాన్ని మార్చుకోవాలి. ప్రతిరోజూ తప్పనిసరిగా కనీసం అరగంట పాటు వ్యాయామం, వీలైనంతగా నడవడం, యోగాసనాలు చేయడం, మాంసాహారాన్ని తగ్గించడం, కొవ్వు పదార్థాలు, తీపి పదార్థాలకు దూరంగా ఉండటం లాంటివి పాటించాలి. ఎక్కువగా పండ్లు, పండ్ల రసాలు, ఆకు కూరలు, శాకాహారం తీసుకోవడం ఉత్తమం. సాఫ్ట్‌వేర్ కంపెనీలు, ఇతర కార్యాలయాల్లో కంప్యూటర్లపై పనిచేసే ఉద్యోగులు గంటకు కనీసం ఒక్కసారైనా లేచి.. పది అడుగులు వేసి, మళ్లీ పని చేసుకోవాలి. ఊబకాయంతో పాటు షుగర్ వ్యాధితో బాధపడే రోగులు ఈ నియమాలు పాటిస్తూనే అందుబాటులో ఉన్న చికిత్స తీసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి.

ఇంజెక్షన్ వైద్యం: ఇటీవలి కాలంలో బరువు తగ్గడానికి, షుగర్ నియంత్రణకు కొత్త తరహా ఇంజెక్షన్లు అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం వీటిపై ప్రజల్లో ఆసక్తి బాగా పెరుగుతున్నది. ముఖ్యంగా జీఎల్‌పీ-1 ఎనలాగ్, ఇతర మందులకు డిమాండ్ పెరుగుతున్నది. కానీ, వీటిని వైద్యుల సూచన మేరకు, వారి పర్యవేక్షణలో మాత్రమే వాడాల్సి ఉంటుంది. లేకపోతే లేనిపోని దుష్ప్రభావాలకు గురయ్యే ప్రమాదం ఉంది.

ఎలా పనిచేస్తాయంటే..: జీఎల్‌పీ-1 రిసెప్టర్ అగొనిస్ట్స్ అనే ఔషధ వర్గానికి చెందిన ఈ మందులను మొదటగా డయాబెట్స్ మెల్లిటస్ చికిత్స కోసం అభివృద్ధి చేశారు. ఆ తరువాత ఈ ఔషధాలు బరువు తగ్గించడంలో కూడా ఉపయోగకరమని శాక్ష్మయ అధ్యయనాలు నిరూపించాయి. ఈ మందుల వల్ల ఫుడ్ ఇన్‌టేక్ తగ్గుతుంది. అంటే ఆహారం తీసుకునే మోతాదు తగ్గుతుంది. దీంతో ఆటోమెటిక్‌గా బరువు తగ్గడమే కాకుండా షుగర్ వ్యాధి కూడా నియంత్రణలోకి వస్తుంది. ఈ ఇంజెక్షన్లు ఎలా పనిచేస్తాయంటే..

ఆకలిని తగ్గిస్తాయి: తకువ ఆహారంతోనే తృప్తి కలిగేలా చేస్తాయి. ఆహారం జీర్ణమయ్యే వేగాన్ని తగ్గిస్తాయి. రక్తంలో చకెర స్థాయిని నియంత్రిస్తాయి దీంతో రోజువారీ క్యాలరీ ఇన్‌టేక్ తగ్గి, బరువు క్రమంగా తగ్గుతుంది. ఎవరికి అవసరం?

ఊబకాయం, అధిక బరువు, షుగర్ వ్యాధి ఉన్నవారికి, జీవన శైలి, ఆహారపు అలవాట్లు మార్చుకున్నా ఫలితం లేని వారికి జీఎల్‌పీ-1 ఎనలాగ్ మందులు బాగా పనిచేస్తాయి. అయితే డాక్టర్ల సూచన మేరకు వీటిని వాడాలి. అందరికీ ఈ మందుల అవసరం ఉండదు.

అపోహలు-వాస్తవాలు: ఈ ఇంజెక్షన్ల వల్ల ప్యాంక్రియాటైటిస్ సమస్య వస్తుందని కొందరిలో ఒక అపోహ ఉంది. కానీ, అది వాస్తవం కాదు. ఇప్పటివరకు జరిగిన శాక్ష్మయ అధ్యయనాల్లో ఈ మందులు వాడిన వారిలో ప్యాంక్రియాటైటిస్ ప్రమాదం పెరిగిందని నిర్ధారణ కాలేదు. అయితే ఇదివరకే ప్యాంక్రియాటైటిస్ నేపథ్యం ఉన్నవారు మాత్రం జాగ్రత్తగా ఉండాలి. అంతేకాకుండా ఈ మందుల వల్ల కళ్ల సమస్యలు, ముఖ్యంగా డయాబెటిక్ రెటినోపతి సమస్యలు పెరుగుతాయనేది మరో అనుమానం. కానీ, అది వాస్తవం కాదు. ఈ మందులు నేరుగా కళ్లను దెబ్బతీయవు. అయితే దీర్ఘకాలంగా అధిక స్థాయిలో షుగర్ ఉన్నవారిలో, చక్కెర స్థాయిలు ఒకసారిగా తగ్గినప్పుడు రెటినోపతిలో మార్పులు కనిపించవచ్చు. అది కూడా తాత్కాలికమే. అందుకని చెక్కర స్థాయిలు నియంత్రణలో ఉండేలా చూసుకుంటూ, క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేసుకోవడం అవసరం.

ఈ మందులు సురక్షితమేనా?: బరువును తగ్గించే ఇంజెక్షన్లు ఎంతవరకు సుక్షితమనేది చాలామందిలో ఉన్న ప్రశ్న. అయితే, ఏదైన ఔషధాన్ని వైద్యుడి పర్యవేక్షణలో సరైన మోతాదులో వాడితేనే అది సురక్షితం. అలా కాకుండా సొంత నిర్ణయాలతో ఔషధాలు తీసుకుంటే.. అవి ప్రాణాపాయస్థితికి తీసుకెళ్లే ప్రమాదం ఉంటుంది. దుష్ప్రభావాలు: కొంతమందిలో వికారం. వాంతులు. ఆమ్లత్వం. మలబద్ధకం వంటి సమస్యలు మొదట్లో కనిపించవచ్చు. చాలా సందర్భాల్లో ఇవి తాత్కాలికమే అని చెప్పవచ్చు.

హెచ్చరిక: బరువు తగ్గించేందుకు వాడే ఈ ఇంజెక్షన్లు కాస్మోటిక్ చికిత్స కాదు. వైద్యుల సలహా లేకుండా ఫార్మసీ నుంచి నేరుగా తీసుకోవడం లేదా ఇతరుల సూచనలతో వాడటం ఆరోగ్యానికి హానికరం. అంతేకాకుండా ఈ ఇంజెక్షన్లు తీసుకున్నంత మాత్రాన బరువు తగ్గడం అనేది సాధ్యం కాదు. జీవనశైలి, ఆహారపు అలవాట్లు మార్చుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా సరైన ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ ఈ మందులు వాడినప్పుడే సత్ఫలితాలు కలుగుతాయి. ప్రపంచవ్యాప్తంగా 2.1 బిలియన్ మంది ఊబకాయంతో బాధపడుతున్నారు. మన దేశంలో వీరి సంఖ్య 30 మిలియన్లకు పైమాటే అని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. అంతేకాదు, ఊబకాయులు అధికంగా ఉన్న దేశాల్లో భారత్ మూడోస్థానంలో ఉంది. ఇక మన హైదరాబాద్ నగర జనాభాలో దాదాపు 20 శాతం మంది అధిక బరువుతో సతమతం అవుతున్నారని పలు వైద్య, ఆరోగ్య గణాంకాలు చెబుతున్నాయి.



జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి..

వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్కు ఎమ్మెల్యేలకు.. అందజేసిన.. యూనియన్ నేతలు..



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

జర్నలిస్టుల హక్కులు, భద్రత, సంక్షేమానికి సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టులు హనుమ కొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం డిమాండ్ల దినోత్స వం నిర్వహించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని పబ్లిక్ గార్డెన్లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి జర్నలిస్టులు నిరసన తెలిపారు. బ్యానర్ పట్టుకుని సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు.అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలదండలు వేసి పూలు సమర్పించి నివాళు లర్పించారు. జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయికి అందజేశారు. అలాగే వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులను కలిసి సమస్యలను వివరించి వినతిపత్రాలు అందజేశారు.

కొత్త మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి.దేశంలో మారుతున్న మీడియా రంగ పరిస్థితులను సమగ్రంగా సమీక్షించి విధానపరమైన సిఫార్సులు చేసేందుకు కొత్త మీడియా కమిషన్ను ఏర్పాటు చేయాలని కోరారు. జర్నలిస్టు లు మీడియా సిబ్బంది, వార్తా సంస్థల భద్రతకు ప్రత్యేక కేంద్ర చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు.కొత్త కార్మిక చట్టాల్లో విలీనమైన 1955,1958 నాటి వర్కింగ్ జర్నలిస్టుల ప్రత్యేక చట్టాల ద్వారా గతంలో కల్పించిన హక్కులు, ఉద్యోగ భద్రత, పని గంటలు, వివాద పరిష్కార విధానాలు, సేవల విరమణకు సంబంధించిన రక్షణలను పునరుద్ధరించాలని కోరారు. ప్రింట్, ప్రసార, డిజిటల్ మీడియా ఉద్యోగులకు వర్తించేలా కొత్త వేతన బోర్డును వెంటనే ఏర్పాటు చేసి ద్రవ్యోల్బ ణానికి అనుగుణంగా వేతనా లను సిఫార్సు చేయాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉ ద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు వైద్య సదుపాయాలను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. స్వేచ్ఛాయుతమైన, ఆర్థికంగా భద్రమైన మీడియా వ్యవస్థ ప్రజాస్వామ్యానికి ఎంతో అవసరమని, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను ప్రభుత్వం త్వరగా పరిష్కరిం చాలని కోరారు.కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డం కేశవ మూర్తి,ఊటుకూరు సీతా రామారావు(సాయిరామ్), రాష్ట్ర హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, నేషనల్ కౌన్సిల్ సభ్యులు పీవీ మదన్ మోహన్, గడ్డం రాజిరెడ్డి,తోట సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, జిల్లా కోశాధికారి పోలిశెట్టి విష్ణువర్ధన్, ప్రెస్ క్లబ్ కోశాధికారి బోలా అమర్, జిల్లా కార్యవర్గ ప్రతినిధులు విజయ్ భాస్కర్, గన్ను సంతోష్ కుమార్, రామారావు,ఉస్మాన్ పాషా, వాజీద్, దండు మోహన్, కొమ్మాలు బిక్షపతి, యాదవ్, విజయ్ భాస్కర్, నయీమ్ పాషా, చుక్కారావు, ముదిగిరి ఓదెలు, నల్లాల బుచ్చిరెడ్డి, ప్రమోద్, అల్లే రామారావు, ప్రదీప్, బి. శ్రీహరి రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

దసరా నాటికి అమ్మవారి రథం ప్రారంభం..

తుదిమెరుగులు దిద్దుతున్న కళాకారులు..
మాడవీధుల నిర్మాణ పనులను పరిశీలించిన..కలెక్టర్, ఎమ్మెల్యే..



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

దసరా పర్వదినం నాటికి భద్రకాళి అమ్మవారి రథాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భద్రకాళి ఆలయ పరిసరాల్లో కొనసాగుతున్న మాడవీధుల నిర్మాణ పనులను వారు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు.తొలుత భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాల్లో నిర్మాణంలో ఉన్న మాడ వీధులు, అమ్మవారి రథం పనులను పరిశీలించారు. దసరా ఉత్సవాల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున పనులను నాణ్యతా ప్రమా ణాలతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.అమ్మవారి రథానికి సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయని, కళాకారులు రథానికి తుది మెరుగులు దిద్దుతున్నారని తెలిపారు. దసరా నాటికి రథాన్ని సిద్ధం చేసి ప్రారంభిం చేలా చర్యలు తీసుకుంటు న్నట్లు పేర్కొన్నారు. మాడ వీధుల నిర్మాణం పూర్త యితే ఆలయానికి వచ్చే భక్తులకు మరింత సౌకర్యం కలగడంతో పాటు ఉత్సవాల నిర్వహణకు అనుకూలంగా ఉంటుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.భక్తుల సౌకర్యం, ఆలయ ప్రాశస్త్యాన్ని దృష్టిలో ఉంచు కుని అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతి, మిగిలి ఉ న్న పనులు, దసరా ఉత్సవాల నాటికి పూర్తి చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించా రు.నిర్ణీత గడువు లోగా పనులను పూర్తి చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట కూడా అధికారులు అజిత్ రెడ్డి,భీమ్ రావు,ఆలయ ఈఓ సునీత,స్థానిక నాయకు లు బోడ డిన్న,డివిజన్ అధ్యక్షులు సమద్,మాజీ అధ్యక్షులు సంగీత,గోల్కొండ సాంబయ్య,క్రాంతి కుమార్, శివ,రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.



మహాత్మాగాంధీ 157వ జయంతిని ఘన జరుపుకున్న మంథని మున్సిపల్ పాలకవర్గం



టి. సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ157వ.జయంతి సందర్భంగా పెద్దపెల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని గాంధీచౌక్లో శుక్రవారం మహాత్మాగాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ మరియు పాలకవర్గ సభ్యులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. అహింస, సత్యాగ్రహ మార్గాల్లో ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య ఉద్యమానికి గాంధీజీ నాయకత్వం వహించారని తెలిపారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉ ద్యమం వంటి అనేక ఉద్యమాల ద్వారా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయమని చైర్మన్ తెలిపారు. ప్రతి ఒక్కరూ గాంధీ ఆశయాలను ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మాచిడి రాజు గౌడ్, పోతరవేని శ్రీలత, ఎల్లంకి వంశీధర్, కాంగ్రెస్ నాయకులు వేముల సమ్మయ్య గౌడ్, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

మార్కండేయ మందిర నిర్మాణానికి విరాళం అందించిన ధ్యావనపల్లి తనిషి రాహుల్ దంపతులు..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్పల్లి పట్టణంలో శుక్రవారం పద్మశాలి సంఘం అధ్యక్షులు ధ్యావనపల్లి రాజారాంహోహోచిన్న కుమారుడుహో ధ్యావనపల్లి తనిషిహోహోరాహుల్ దంపతులు అక్షరాల యాభై ఒక్క వెయ్యి నూట పదహారు రూపాయలు 51,116 విరాళంగా ఇచ్చి శ్రీ శివ భక్తహోహోమార్కండేయ మందిర పునర్నిర్మాణంలో శాశ్వత సభ్యులుగా సభ్యత్వం తీసుకోవడం జరిగిందిహోపద్మశాలి సంఘం అధ్యక్షులు ధ్యావనపల్లి రాజారాంహోహోమాట్లాడుతూహోవీరికి వీరి కుటుంబ సభ్యులకు శ్రీ శివభక్త మార్కండేయహోహోశక్తి గణపతి శ్రీ వల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిఅనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలోహోపట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ధ్యావనపల్లి రాజారాం ఉపాధ్యక్షులు సంకు ఆనంద్ అన్నం నాగరాజ్ ప్రధాన కార్యదర్శి భీమనాథ్ సత్యనారాయణ కోశాధికారి బేతు భాస్కర్ సహాయ కార్యదర్శి గంగుల ప్రసాద్ నడికట్ల సత్యనారాయణహోహోధ్యావనపల్లి ప్రసాద్ ప్రచార కార్యదర్శి ధ్యావనపల్లి గణేష్హోహోకార్యవర్గ సభ్యులు గురూడు హన్మాండ్లుహో అడెపు శివాజీ వాసాల బాల్ రాజ్ అడెపు రాజ్ కుమార్ పోతు గణేష్ వంగరి ద్విజేంద్రనాథ్ ధ్యావనపెల్లి కార్తీక్ మిట్టపల్లి రాముహోహోనాగేష్ తదితరులు పాల్గొన్నారు.



మహనీయుల జయంతిని ఘనంగా జరుపుకున్న మంథని పట్టణ బిజెపి..

టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

భారత స్వాతంత్ర్య ఉద్యమకారుడు దేశ రెండవ ప్రధానమంత్రి, 1965 ఇండో పాకిస్తాన్ యుద్ధం సమయంలో దేశాన్ని నడిపించి జై జవాన్ జై కిసాన్ నినాదాన్ని ఇచ్చి దేశ ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన మహనీయుడు లాల్ బహదూర్ శాస్త్రి మరియు మాత్మ గాంధీ జయంతిలను పెద్దపెల్లి జిల్లా మంథని పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యకర్తల బృందం శుక్రవారం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ప్రతి భారతీయుడు సింహంలా ప్రపంచానికి కనబడాలని ఈ దేశంపై దురాక్రమనకు పాల్పడ్డ ఎవరికైనా సింహ స్వప్నం కావాలని మంథని ప్రజలంతా ఆ మహనీయని ధైర్యసహసాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం అహింసా మార్గం ద్వారా ఈ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధిస్తుందని బలంగా నమ్మి అదే దిశలో దేశ ప్రజలు నడిపించిన మహనీయుడు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ జయంతి ని కూడా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ముదిరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్ జిల్లా కౌన్సిల్ మెంబర్ బోగోజు శ్రీనివాస్ అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్ బిజెపి సీనియర్ నాయకులు రాపర్తి సంతోష్ పట్టణ ఉపాధ్యక్షులు బొల్లంపల్లి లక్ష్మణ్ పట్టణ కార్యదర్శి పార్వతి విష్ణుపట్టణ కోశాధికారి వొడ్నాల శ్రీనివాస్ మరియు శ్రావణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.



మెగా హెల్త్ క్యాంప్, రక్తదాన శిబిరంలో పాల్గొన్న.. ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు..





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో

వడ్డేపల్లిలో దళిత సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఫాదర్ కొలంబో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, మెడికేర్ జనరల్ హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్, రక్తదాన శిబిరంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆరోగ్య శిబిరాన్ని సందర్శించి వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు, సిబ్బం దిని అభినందించారు. శిబిరా నికి వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులోనే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇలాంటి ఆరోగ్య శిబిరాలు ఎంతో ఉ పయోగపడతాయని పేర్కొన్నారు.అనంతరం రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదానం చేస్తున్న దాతలను అభినందించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర సమయాల్లో రక్తం అందు బాటులో ఉండేందుకు యువత, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. సమాజంలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు అవసరమైన వారికి వైద్య సేవలు అందించడం అభినందనీయమని తెలిపారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణకు స్వచ్ఛంద సంస్థలు, వైద్య సంస్థలు చేపడుతున్న సేవా కార్యక్రమాలకు తమ సహ కారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘం గ్రామ కమిటీ ప్రతి నిధులు, వైద్యులు, వైద్య సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆశయ సాధనలో నిమగ్నమవ్వాలి : సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్పల్లి టౌన్

స్వతంత్ర పోరాట సమయంలో భారతీయులందరి లక్ష్యం స్వతంత్ర భారతావని కాంక్షించడం. వందల ఏళ్ల నుండి భారతీయులందరు స్వతంత్రం కోసం పోరాటం చేస్తున్నారు.కానీ ఉద్యమానికి సారథ్యం లేక ఆటంకాలు కలుగుతున్న నేపథ్యంలో మహాత్మా గాంధీ ఉద్యమానికి సారథ్యం నిర్వహించి కడదాకా తీసుకెళ్లి స్వాతంత్రాన్ని సిద్ధింప చేశారు .అందుకే ఆయన్ని జాతిపిత గా అభివర్ణిస్తారు.

మహాత్మ గాంధీ పుట్టిన రోజును పురస్కరించుకొని మల్లపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం అలాగే గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఉప సర్పంచ్ గడ్డం సోమారెడ్డి, పాలకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది,ఆశా వర్కర్లు, అంగన్వాడీ ఉపాధ్యాయుడు, తదితరులు పాల్గొన్నారు.

తాడిచర్ల అభివృద్ధికి ప్రణాళికలు.. గాంధీజీ జయంతి వేడుకలు..

మల్హర్, ప్రత్యక్ష సాక్షి

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ బండి స్వామి అధ్యక్షతన శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. తొలుత గాంధీ జయంతిని పురస్కరించుకొని మహాత్మాగాంధీకి నివాళు లర్పించారు.అనంతరం గ్రామాభివృద్ధి ప్రణాళికలో భాగంగా విలేజ్ రిసోర్స్ మ్యాప్ను ప్రదర్శించి గ్రామ వనరులు, అభివృద్ధి అవసరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, అభివృద్ధి కార్యక్రమాలు, స్వచ్ఛతా హీ సేవ అంశాలపై చర్చించారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి, ఏపీఓ గిరి హరీష్, ఉపసర్పంచ్ బొబ్బిలి రాజు, వార్డు సభ్యులు తిర్రి అశోక్ గౌడ్, కామ బాపు, పమ్మడి నిరంజన్ రావు, మేనం సంగీత రాకేష్, చల్లా మహేందర్తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



తాడిచర్లలో ఏఎంఆర్ వార్షికోత్సవ వేడుకలు.. ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాలు..

మల్హర్, ప్రత్యక్ష సాక్షి

మండల కేంద్రమైన తాడిచర్ల లోని ఓసిపి బ్లాక్ 01 ఓపెన్ కాస్ట్ బొగ్గు వెలికితీత పనులు నిర్వహిస్తున్న ఏఎంఆర్ ఇండియా లిమిటెడ్ కంపెనీ 34వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం తాడిచర్ల ఓసీపీ కోల్బ్లాక్-1 ఆవరణలో ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్ రెడ్డి సాయిబాబా విగ్రహానికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఉ ద్యోగులు, కార్మికులతో కలిసి కేక్ కట్ చేశారు.

ఈ సందర్భంగా ఉద్యోగులు, కార్మికులకు కంపెనీ టీషర్ట్లను పంపిణీ చేశారు. భద్రతకు ప్రాధాన్యమిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ప్రభాకర్ రెడ్డి సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కె.ఎస్.ఎన్. మూర్తి, మైన్ మేనేజర్ శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ సురేష్ బాబు, జీఎం మెకానికల్ విశ్వ ప్రసాద్, హెచ్ఆర్ డీజీఎం రమేష్ బాబు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.



printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com